
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 16 సెప్టెంబర్ 2023
5






విద్యుత్ వెలుగుల్లో 'బ్రహ్మాండ' నాయకుడు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న తిరుమల

సీట్ల 'పొత్తు' ఎలా..?



టిడిపిలో అంతర్మథనం

టిడిపి, జనసేన మధ్య రాజమండ్రి వేదికగా పొత్తు పొడిచింది.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించినప్పటి నుంచి టిడిపి చేస్తున్న 'నేను సైతం' దీక్షల్లో ఆ పార్టీ శ్రేణులు పాల్గొని సంఘీభావం ప్రకటిస్తున్నారు. పొత్తు హర్షనీయమని ప్రకటనలు చేస్తున్నారు. నాయకులు ఒకరికొకరు అండగా ఉందామని, కలిసి నడుద్దామని ప్రసంగాలు చేస్తున్నారు. అయితే 'పొత్తు' పొడిచినప్పటినుంచి టిడిపి, జనసేన ప్రధాన నాయకత్వంలో అంతర్మథనం మొదలయ్యింది. పొత్తు సరే, సీట్లు ఎలా అనేది వారి చింత. జనసేన ఇప్పటికే కొన్ని సీట్లు బలంగా కేంద్రీకరించి పని చేయాలని చూస్తోంది. ఈ నేపథ్యంలోనే తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోనూ రెండు మూడు సీట్లు ఆశించే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే ఆ నియోజకవర్గాలను నమ్ముకుని టిడిపి బలీయంగా ఉంది. ఇటీవల కాలంలో టిడిపిలో చేరిన వారు జనసేన వైపు నుంచి సీటు ఆశించే అవకాశం లేకపోలేదు.

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 14 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ ఉన్నాయి. జనసేన బలిజ సామాజికవర్గం ఎక్కువగా ఉన్న మదనపల్లి, చిత్తూరు, తిరుపతి సీట్లను టిడిపి పొత్తు ఉంటే అడగాలని ఎప్పటినుంచో చర్చ నడుస్తోంది. తిరుపతి పార్లమెంట్ కూడా ఇవ్వాలని పట్టుబట్టనుంది. ఈ నేపథ్యంలో టిడిపి, జనసేన మధ్య పొత్తు పొడవడం, ముందస్తు ఎన్నికలు వస్తాయని ఊహాగానాలు రావడంతో మదనపల్లి ఇన్‌ఛార్జి రాందాస్ చౌదరిని, చిత్తూరులో డికె ఆదికేశవులునాయుడు తనయుడు డిఎ శ్రీనివాసును, తిరుపతిలో పవన్‌కల్యాణ్ లేదా పసుపులేటి హరిప్రసాద్, కిరణ్‌రాయల్ పోటీ చేయాలనే ఆలోచన ఉంది. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరులో బలిజ సామాజికవర్గం ఉండడంతో గెలుపు సునాయాసం అవుతుందని పవన్‌కల్యాణ్ ఆలోచన. తన అన్న చిరంజీవి పాలకొల్లు, తిరుపతిలో పోటీ చేయగా సొంతూరులో ఓడిపోయారు. ఈ నేపథ్యంలో బలిజ సామాజికవర్గం ఎక్కువగా ఉన్న తిరుపతి అసెంబ్లీకి పంపించారు. మొదటి ప్రాధాన్యత పవన్‌కల్యాణ్ తిరుపతినే ఆశించే అవకాశం ఉంది. తిరుపతి పార్లమెంట్ స్థానాన్ని పలువురు పోటీలో ఉన్నారు. టిడిపి నుంచి మాజీ మంత్రులు పనబాక లక్ష్మి, పరసారత్నం, మాజీ ఎంఎల్‌ఎ నెలవల సుబ్రమణ్యం ఆశిస్తున్నారు. జనసేన తిరుపతి పార్లమెంట్‌పైనా కన్నేసి ఉంది. చంద్రబాబునాయుడు ఈ ముగ్గురు సీనియర్ల భవిష్యత్ ఏంటని చర్చ నడుస్తోంది. ఇప్పటికే మదనపల్లిలో మాజీ ఎంఎల్‌ఎ దొమ్మలపాటి రమేష్, కాంగ్రెస్ నుంచి వైసిపిలో చేరిన మాజీ ఎంఎల్‌ఎ బాషా కూడా టిడిపిలోకి వచ్చారు. అక్కడ వారి పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. తిరుపతిలో మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ తనకే సీటు వస్తుందని ధీమాతో ఉన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు వూకా విజయకుమార్, ఇటీవలే టిడిపి కండువ ధరించిన టిటిడి బోర్డు మాజీ సభ్యులు ఒవి రమణ సీటు కోసమే వచ్చారు. పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు జరిగితే టిడిపిలోనూ నేతల చీలిక వచ్చే అవకాశం లేకపోలేదు. అయితే టిడిపి బిజెపితో పొత్తు ఉంటుందని అధికారికంగా ప్రకటించనప్పటికీ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బిజెపి కూడా తమతో కలిసొస్తుందని చెబుతున్నారు. బిజెపి, జనసేన పొత్తులో భాగంగానే తిరుపతి పార్లమెంట్ అడుగుతుంది. బిజెపి సైతం సత్యవేడు నియోజకవర్గం తమకు కేటాయించాలని అడుగుతోంది. ఏదిఏమైనా జనసేన, టిడిపి పొత్తు ఆయా పార్టీలో క్యాడర్‌ను ఉత్సాహపరచినప్పటికీ, నాయకత్వంలో మాత్రం అంతర్మథనం నెలకొంది.

ఊహించలేనంతగా తిరుపతి రోడ్ల విస్తరణ : భూమన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో ఎవ్వరూ ఉహించలేనంతగా నూతన రహదారులను తీసుకురావడమే కాకుండా అంతర్గత రోడ్లను విస్తరించి నగరాభివద్ధికి కషి చేస్తున్నామని టీటీడి చైర్మెన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం 4 కోట్ల 78 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లను, డ్రైన్లను ప్రారంభించారు. భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ రెడ్డి, ముద్ర నారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో తిరుపతిలో ఒకవైపున అభివద్ధి, మరోవైపున సంక్షేమంతో దూసుకు పోతున్నదన్నారు. తిరుమల ఆలయంలో ఆనంద నిలయాన్ని నిర్మించిన పాలకులు వీర నరసింగ యాదవ రాయ మార్గముగా పేరును పెట్టడం జరిగిందని, ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, కార్పొరేటర్లు పుల్లూరు అమరనాథ రెడ్డి, ఆధం రాధాకష్ణ రెడ్డి, బోకం అనీల్ కుమార్, తిరుపతి మునిరామిరెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

టిటిడి విశ్రాంత ఉద్యోగులకూ 200 ఎకరాలు

టిటిడి రిటైర్డ్ ఉద్యోగులకూ ఇంటి స్థలాలు ఇచ్చేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి అంగీకరించారని, ఇందుకోసం మరో 200 ఎకరాలు కేటాయిస్తామని, ఏ ఒక్కరినీ అసంతృప్తికి గురిచేసే అవకాశం లేదని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 18న సోమవారం సిఎం జగన్మోహన్‌రెడ్డి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు విచ్చేస్తారని, తొలుత శ్రీనివాస సేతు ప్రారంభించి, ఉద్యోగులకు ఇంటి స్థలాలు పంపిణీ చేసి, అనంతరం గంగమ్మ ఆలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ఇంటిస్థలాల పంపిణీ కోసం ఏర్పాటు చేస్తున్న వేదిక, శ్రీనివాస సేతు, తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తిరుపతి నగరం సిగలో మరో మణిహారం కాబోతున్న శ్రీనివాస సేతును ప్రారంభిస్తారని, రూ.650 కోట్లతో నిర్మించిన ఈ వంతెనపై 19వ తేదీ నుంచి వాహనాల రాకపోకలకు అనుమతిస్తారని అన్నారు. తమది అభివృద్ధి, ఆధ్యాత్మిక, ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, జెఇఒ సదా భార్గవి, కమిషనర్ హరిత, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, కార్పొరేషన్ ఎస్ఇ మోహన్, ఆఫ్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామి పాల్గొన్నారు.



శ్రీనివాస సేతు వద్ద చైర్మన్ పరిశీలన

ఉమ్మడి శత్రువు వైసిపినే.. : ఎస్‌సివి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి శత్రువు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని, కుదిరితే కమ్యూనిస్టులు, బిజెపిలనూ కలుపుకుని జగన్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని మాజీ ఎంఎల్‌ఎ ఎస్సీవి నాయుడు అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో వైసిపి వ్యతిరేక పార్టీలు 175 స్థానాల్లో గెలవడం ఖాయమన్నారు. టిడిపి అధ్యక్షులు నారా చంద్రాబునాయుడును అప్రజాస్వామిక పద్ధతిలో అరెస్టు చేయడం బాధాకరమన్నారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలంటే టిడిపి, జనసేనలతో కమ్యూనిస్టులు కలిసి రావాలన్నారు. విలేకరుల సమావేశంలో చక్రాల ఉష, నారాయణయాదవ్, గోగినేని భాస్కర్‌నాయుడు, హరిబాబునాయుడు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో.. ముస్లీం సోదరులు భవానీనగర్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఫీఅహ్మద్, మహ్మద్‌నబీ,హమీద్‌బాషా పాల్గొన్నారు. **వెదురుకుప్పంలో...** క్లస్టర్ ఇన్‌ఛార్జి పి.మోహన్‌మురళి ఆధ్వర్యంలో మూడో రోజూ దీక్షల్లో పాల్గొన్నారు. త్వరలోనే నిర్దోషిగా చంద్రబాబు బయటకు వస్తారన్నారు. లోకనాథ్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, బియ్యం రవి, రమణారెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో ఎస్సీవీ



కొనసాగుతున్న టిడిపి దీక్షలు

బంగారుపాళ్యంలో... చంద్రబాబును జైలునుంచి విడుదల చేయాలని గ్రామదేవత సత్యమ్మకు పూజలు చేశారు. నలగాంపల్లి గ్రామదేవత ఎల్లమ్మకూ ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచి ప్రకాష్‌నాయుడు, స్వామిదాస్, గౌతమి, ప్రసన్నకుమారి పాల్గొన్నారు. **గుడిపల్లిలో...** టిడిపికి చెందిన ప్రశాంత్ విజయవాడలోని కనకదుర్గమ్మ గుడికి కాలినడకన వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. **చంద్రగిరిలో...** శ్రీమూలస్థాన ఎల్లమ్మకు పట్టు వస్త్రాలను పులివర్తి సుధారెడ్డి సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు కులదైవమైన నాగాలమ్మకు పూజలు చేశారు. **వరదయ్యపాలెంలో..** ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ మండల అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రిలేదీక్ష నిర్వహించారు. సత్యవేడు టిడిపి ఇన్‌ఛార్జి హెలెన్, మాజీ ఎంఎల్‌ఎ హేమలత పాల్గొన్నారు. జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్, సిపిఐ నాయకులు చిన్నిరాజ్ మద్దతు తెలిపారు. **తిరుపతి (మంగళం)లో...** సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో అలిపిరి వద్ద టెంకాయలు కొట్టి శ్రీవారికి మొక్కులు తీర్చుకున్నారు. బిసి సెల్ ఉపాధ్యక్షులు పాలముంతల సుబ్బుయాదవ్, జడరెడ్డి భాస్కర్‌రెడ్డి, అల్లాబాషా, హరిక్రిష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.



అక్కుర్తి దళితుల దీక్ష విరమణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తాము సాగు చేసుకుంటున్న భూములపై అగ్ర కులస్తులకు అక్రమంగా జారీ చేసిన పట్టాలను రద్దు చేయాలంటూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శ్రీకాళహస్తి రూరల్ మండలం అక్కుర్తి గ్రామ దళితులు నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షను శుక్రవారం విరమించారు. సమస్యను పరిష్కరిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే, ఆర్డీవో, తహశీల్దార్ నుంచి స్పష్టమైన హామీ రావడంతో దీక్షను విరామిస్తున్నట్లు తెలియజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పట్టణ బాధ్యుడు గంధం మణి బాధితులకు నిమ్మరసం అందించి దీక్షను విరమయింపజేశారు. పేదలు ఎక్కడ నిరాదరణకు గురైనా వారికి ఎర్ర జెండా అండగా ఉంటుందనీ, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు.

సూళ్లూరుపేటలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి–సూళ్లూరుపేట

సూళ్లూరుపేట పట్టణంలోని సత్య సాయి కళ్యాణ మండపం లో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బాలాజీ పాలొన్నారు. ముందుగా జాయింట్ కలెక్టర్ కు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. జాయింట్ కలెక్టర్ అప్పటికప్పుడే మండల,జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడం తో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, ఆర్డీవో చంద్ర ముని, డి.ఎస్.పి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీఓ ప్రమీల రాణి, మునిసిపల్ కమిషనర్ నాగిశెట్టి నరేంద్ర కుమార్ పాల్గొన్నారు

టీటీడీకి మూడు అంబులెన్సులు విరాళం

తిరుమల : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర ఝా శుక్రవారం రూ.93 లక్షలు విలువైన మూడు అంబులెన్సులను టీటీడీకి విరాళంగా అందించారు. ముందుగా అంబులెన్సులకు శ్రీవారి ఆలయం ఎదురుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనాల తాళాలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు. .

మోక్షగుండం సేవలు ఆదర్శనీయం

ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరాయ సేవలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివద్ధికి కషి చేయాలని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు కోరారు. స్థానిక ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ. మోక్షగుండం ఇంజనీర్ గా అనేక నిర్మాణాత్మక పనులను చేపట్టి ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచారన్నారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సమాజాభివద్ధిలో మరపురాని పాత్రను పోషించారన్నారు. పనినే దైవంగా భావించిన ఆయనను అప్పట్లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో గౌరవించడం గొప్ప విషయమన్నారు. దేశంలోని 8 విశ్వ విద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసి గౌరవించాయని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపిసిపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జె. పద్మాజనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ రంగంలోని ఇంజనీర్లు మోక్షగుండం అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు వి.ఎన్. బాబు, ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, కె. శివ ప్రసాద రెడ్డిలు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరాయ సమాజానికి మహోన్నత సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, డి.వి. చలపతి, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె. విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ది అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజినీర్స్ (టేప్) ఆధ్వర్యంలో ఇంజినీర్స్‌డే నిర్వహించారు. సిపిఐ కార్యాలయంలోని కల్యాణ మండపంలో కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ అధికారి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. టేప్ అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి,చైర్మన్ వెంకటేష్‌బాబు పాల్గొన్నారు. ది వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్ ప్లానర్స్ అండ్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో జరిగింది. స్మార్ట్‌సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ ఆడిటోరియంలో రాజ్‌కుమార్ కచ్చర్ల అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజినీర్స్ దక్షిణాది రాష్ట్రాల ఉపాధ్యక్షులు చేతన జైన్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. భక్తవత్సలం, బాలసుబ్రమణ్యం, రెడ్డెప్పనాయుడు పాల్గొన్నారు.

అమర ఆస్పత్రిలో ల్యాప్రోస్కోపీ చికిత్స

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట రైల్వే కోడూరు మార్గంలోని అమర హాస్పిటల్ నందు హయత్ బీ (56) కడుపు ఉబ్బరంతో, వాంతులతో ఇబ్బంది పడుతూ అమర హాస్పిటల్‌కి వచ్చింది. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ మునికష్ణను సంప్రదించగా ప్లీహంలో క్యాన్సర్ లింపోమా వలన రక్తహీనత వచ్చిందని, 3.5 కిలోల బరువు కలిగిన ప్లీహం భారీగా పెరిగిందని గమనించారు. గురువారం సర్జరీతో తొలగించారు. డాక్టర్ మునికృష్ణ మాట్లాడుతూ అమర ఆస్పత్రిలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ డిపార్టుమెంట్‌లో జీర్ణకోశ వ్యవస్థలోని ఎలాంటి సమస్యకైనా క్యాన్సర్ సంబంధిత సమస్యకైనా ల్యాప్రోస్కోపీ ద్వారా అత్యుత్తమ చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు.



కళాశాల జీవితం ఎంతో విలువైనది : టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

కళాశాల జీవితం ఎంతో విలువైనదని, క్రమశిక్షణ, సమయపాలన పాటించిన వారు జీవితంలో విజేతలు అవుతారని తిరుమల తిరుపతి దేవస్థానముల విద్యాధికారి ఎం.భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళావాల వార్షికోత్సవం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చక్కని మౌళిక సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుత్తూరు పోలీసు డివిజన్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలిసీ తెలియక ఏదైనా పొరబాటు చేసి ఒకసారి పోలీసు స్టేషన్‌కో, కోర్టుకో వెళితే విద్యార్థుల భవిష్యత్ పాడవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులు తమ జీవితాన్ని చక్కగా దిద్దుకోవాలన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ జయప్రకాష్ మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకూ విద్యార్థులు చదువుకోడానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా



హాస్టల్ వసతి, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.రవి మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి చెందాలంటే పేదరికం పోవాలంటే ప్రభుత్వ విద్యాసంస్థల మనుగడపై ఉధారపడి ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో సిపిఎంలోకి వలసలు

సీపీఎంలోకి సంక్రాంతి, రాపూరు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సీపీఎం మాజీ కార్యకర్తలు సంక్రాంతి వెంకటయ్య, రాపూరు సుబ్రమణ్యంలు తిరిగి వారి మాత పార్టీలో చేరారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం జరిగిన సీపీఎం ప్రాంతీయ నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల సమాశంలో వారిరువురు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సమక్షంలో తిరిగి మాత పార్టీలోకి రావడం జరిగింది. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశంలో రాజకీయ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ల చేతుల్లో కీలుబొమ్మలవుతున్న నేపథ్యంలో దేశంలో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ఆకలి పెచ్చుమీరుతున్నాయని వాపోయారు. ఈ తరుణంలో ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు దేశ ప్రజలు చూస్తున్నారనీ, ఆ ప్రత్యామ్నయం కమ్యూనిస్టులే అవ్వాలని చెప్పారు. సీపీఎంలో చేరుతున్న వారంతా పార్టీ లక్ష్యాల కోసం పనిచేయాలనీ, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పారిశ్రామికంగా దినదినాభివద్ధి చెందుతోందనీ, కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికుల శ్రమను యాజమాన్యాలు దోపిడీ చేస్తున్నాయనీ, వారి పక్షాన పోరాడేందుకు సిపిఎం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాపూరు, సంక్రాంతి తో పాటు మరో పది మంది యువకులు చేరారు.నాయకులు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, నాగరాజు, వెంకటేష్, రమేష్, చెంగయ్య, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు : కలెక్టర్

ప్రజాశక్తి - క్యాంపస్

వైద్య రంగంలో విప్లవాత్మక చర్యలు చేపట్టి చరిత్ర సష్టించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది అని కలెక్టర్ కె.వెంకట రమణ రెడ్డి అన్నారు. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం విజయ నగరం జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించి అక్కడ నుండి రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో మరో నాలుగు కొత్త వైద్య కళాశాలలను వర్చువల్ విధానంలో ప్రారంభించి ప్రసంగించారు. శ్రీ వేంకటేశ్వర మెడికల్ కళాశాల ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఎంఎల్సి సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ తదితర అధికారులతో, వైద్య విద్యార్థులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 11 మెడికల్ కాలేజీ లు మాత్రమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఉన్నాయని, ఈ ప్రభుత్వం వచ్చాక మరో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, అందులో నేడు 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, వచ్చే సంవత్సరం ఐదు వైద్య కళాశాలలను అడ్మిషన్ స్థాయికి తెస్తామని, ఆ మరుసటి సంవత్సరం మిగిలిన ఏడు వైద్య కళాశాలలను అడ్మిషన్ స్థాయికి తెస్తామని అన్నారు. గతంలో ఉన్న వైద్య కళాశాలల లో వైద్య సదుపాయాలు పెంచి, ఆధునిక టెక్నాలజీ అమలుతో నాడు నేడు కింద రూపు రేఖలు మార్చి ఆధునీకరణ చేయడం జరిగిందని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ లోని దాదాపు అన్ని పోస్టులను భర్తీ చేయడం జరిగిందని అన్నారు. మంచి డాక్టర్లుగా కావాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల్లో కూడా మెరుగైన వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో అనేక చర్యలు చేపట్టామని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నేటి నుండి ప్రారంభిస్తున్నామని అన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ నేడు ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభం ఒక చరిత్రని, గ్రామీణ విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్ష గా ఉంటుందని, చాలా కష్టపడి చదివినా విద్యార్థులకు నాలుగు సంవత్సరాల ఎంబీబీఎస్ లో సీట్ పొందడం ఒక యుద్ధమేనని, అలాగే పీజీ సీటు రావడం కూడా ఒక గట్టి పోరాటమే అన్నారు. ఐశ్వర్య అనే పీజీ విద్యార్థిని గైనకాలజీ విభాగం నుండి మాట్లాడుతూ తాను కేరళ నుండి వచ్చి ఎస్వీ మెడికల్ కాలేజీలో చదువుతున్నానని, నేటి సిఎం తండ్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి గుల్బర్గాలో మెడికల్ గ్రాడ్యుయేషన్ అభ్యసించి ఎస్వీ మెడికల్ కళాశాలలో ఇంటర్న్ షిప్ చేశారని, ఈ కళాశాలలో తాము చదువుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, వారి తనయుడైన మీరు మరింత గొప్పగా వైద్య ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని కొనియాడారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ప్రారంభ నేపథ్యంలో బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డి ఎం హెచ్ ఓ శ్రీహరి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ పార్థసారథి పాల్గొన్నారు.

వేడుకగా లక్షకుంకుమార్చన సేవ

తిరుపతి సిటి : కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణమాసంలో చివరి శుక్రవారం రోజున శ్రీ కామాక్షి అమ్మవారికి లక్ష కుంకుమార్చన సేవ వేడుకగా జరిగింది. ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానానికి దారేది..!

- ఏ అధికారికి చెప్పినా పట్టని గోడు- మృతదేహంతో ఆందోళన

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : ' మా శ్మశాన వాటికకు దారి లేదు.. ఏ అధికారికి చెప్పినా మా గోడు పట్టించుకోలేదు..' అంటూ తిరుపతి జిల్లా గూడూరు రూరల్ మండలం విందూరు గ్రామం వద్ద గ్రామస్తులు మృతదేహంతో శుక్రవారం ఆందోళన చేపట్టారు. కొందరు స్థానిక నేతలు స్మశానానికి వెళ్లే రహదారిని ఆక్రమించారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీంతో గ్రామ శివారు ప్రాంతంలోని శ్మశాన వాటిక సమీపంలో మృతదేహాన్ని నేలపై ఉంచి శ్మశానానికి దారి చూపాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యని ఎవరి దృష్టికి తీసుకువెళ్లినా ఎవరూ పట్టించుకోవడంలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణ దారుల చెర నుండి శ్మశాన వాటిక స్థలాన్ని విడిపించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని వారికి సర్ది చెప్పడంతో అంత్యక్రియలు పూర్తి చేశారు.

జోరుగా మాల్ ప్రాక్టీస్

ఇద్దరు విద్యార్థుల పట్టివేత

ప్రజాశక్తి- ఏర్పేడు : ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామం లోని ఈశ్వర్ రెడ్డి కళాశాలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ ఇద్దరు విద్యార్థు లు పట్టుబడ్డారు. అంజి మేడు లోని కళాశాలలో మాల్ ప్రాక్టీస్ జరుగు తోందని కలెక్టర్ కె వెంకటరమణారెడ్డికి వచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఏర్పేడు తహశీల్దారు సుద్దాల శివ ప్రసాద్ కళాశాలలో పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు స్టూడెంట్స్ మాల్ ప్రాక్టీస్కు పాల్పడుతూ పట్టుబడ్డారు. సెమిస్టర్ పరీక్షలు చూసి రాస్తుండగా ఇద్దరిని పట్టుకున్నారు. ఈ దాడుల్లో తహశీల్దార్ తో పాటు ఇన్‌స్పెక్టర్ సంతోష్, ఇతర అధికారులు దాడులు చేశారు. ఫోర్త్ సెమిస్టర్ టాక్సేషన్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. 692 మంది విద్యార్థులు 24 పరీక్ష గదులలో పరీక్షలు రాస్తున్నారు.



ఎన్జీటీ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఎన్జిటి నిర్దేశించిన నియమాలకు లోబడే ఆసుపత్రులలో జీవ వ్యర్థాల నిర్వహణ జరగాలని న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణ కుమార్ సూచించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో జీవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కాలుష్య కారకాలను మానవ జీవన శైలి నుండి క్రమేపీ తగ్గించుకునేలా ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై మెలగాలన్నారు. కాలుష్య రహిత దేశంగా భారతదేశ అన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్టు సుధాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జీవో వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ఎలా నిర్మూలించాలని అంశాలను ఆసుపత్రి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి అధికారి నరేంద్రబాబు, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పార్థసారధి రెడ్డి, సీఎస్ఆర్ఓ ఆర్ఆర్ రెడ్డి, హెచ్ఓడి డాక్టర్ ప్రమీల, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది కుమార్, అశోక్ పాల్గొన్నారు.



గంజాయి పట్టివేత

ఇద్దరు అరెస్ట్

- 8 కేజీలు గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో అక్రమం గా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీబీ అడిషినల్ ఎస్పీ రాజేంద్ర పర్యవేక్షణలో డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో సీఐ వెంకటేశ్వర్ రెడ్డి,ఎస్సై రవిబాబు అధ్వర్యంలో జరిపిన తనిఖీలలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సమీపంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న చెన్నైకి చెందిన నటరాజన్,భీమవరం ప్రాంతానికి చెందిన సింథేరీ చెల్లారావు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి లక్షా ఇరవై వేలు విలువ చేసే 8 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు డి.ఎస్.పి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

నూతన పింఛన్లు పంపిణీ



ప్రజాశక్తి- కే వి బి పురం: కే వి బి పురం మండలంలోని రాయపేడు గ్రామ సచివా లయం పరిధిలో కొత్తగా మంజూరైన16 మంది పింఛ న్ల లబ్ధిదారులకి ఎంపీపీ ముని లక్ష్మి నందకుమార్ హిస్టర్ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య చేతుల మీదుగా నగదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీ సూర్యోదయా నికిముందే వాలంటీరులు గడప గడపకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడంతో అవ్వ తాతల కళ్లలో ఆనందం [illegible] ఎవరికి ఏ ఆపద వచ్చినా [illegible] ప్రతి కుటుంబానికి ఆర్థిక చేయూతనిస్తున్న భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు , సచివాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసిపి కన్వీనర్ తండ్రికి నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం బట్లి వాసాల కండ్రిగకు చెందిన వైసిపి సచివాలయ కన్వీనర్ వాసాల రమేష్ యాదవ్ తండ్రి వాసాల సుబ్రహ్మణ్యం యాదవ్ అకస్మి కంగా మృతి చెందారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాలు, యువజన క్రీడా శాఖ మంత్రి ఆర్కె రోజా సోదరులు వారి ఇంటి వద్దకు వెళ్లి సుబ్రహ్మణ్యం యాదవ్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట వైసిపి జడ్‌పిటి సురేష్ రాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోషకాహార ప్రాముఖ్యత అవసరం



ప్రజాశక్తి - కోట: ప్రతిఒక్కరూ పోషకాహార విలువలు తెలుసు కుని వాటి ప్రాముఖ్యతను అవగా హన చేసుకోవడం ఎంతైనా అవస రం ఉందని కోట అంగన్ వాడీ సిడీపీఓ మునికుమారి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. అనంతరం సిడిపీఓ మునికుమారి మాట్లాడుతూ తల్లులు పోషకాహార ప్రాముఖ్యత, బాలామృతం, పరిశుభ్రత, టీహెచ్ఆర్ పంపిణీ గురించి వి తెలిపా మన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ ఐ. కృష్ణమ్మ, ఏఎన్ఎమ్, మహిళా పోలీసు మౌనిక, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణకు రిలే దీక్ష



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధం చేయాలంటూ స్థానిక మున్సి పల్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వాటి అనుబంధ సంఘాల నాయకులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుడ్డ రాజా, ఎంఎస్పీ తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ పెంచలి రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీలలో ఎస్సీలలో ఉన్న 59 ఉప కులాలకు సమ న్యాయం జరగాలని ఉద్దేశంతో ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అన్నారు. 2014 ఎలక్షన్ కి ముందుగా తాము అధికారంలోకి వచ్చిన 100 రోజులలో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం పలుకు మీనమేషాలు ఎందుకు లెక్కిస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యతీష్, బాలసుబ్రమణ్యం, ఎస్. వెంకట ముని, బాలరాజు, ఎస్ వెంకటేష్, కే. మురళి, ఉదయ్, శశి, ఈశ్వర్ పాల్గొన్నారు.

నాడు- నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం

ప్రజాశక్తి -తడ: నాడు నేడు పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి డా వి శేఖర్ , ఉపవిద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి , సమగ్రశిక్షా ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామచంద్ర రెడ్డి, మండల విద్యాశాఖాధికారి 1 సరస్వతి , మండల విద్యాశాఖాధికారి 2 మల్లికార్జున రావు హాజరయ్యారు. నాడు నేడు పనులను వేగవంతం చేయాలని, కాంపౌండ్ వాల్ ముగింపు చేయాలని సూచించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్: రూరల్ మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీలో పారిశుధ్య పనులను సర్పంచ్ వనిత దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో రోడ్లపై పిచ్చి మొక్క లు తొలగించి, డ్రైనేజీ కాలువల్లో ఉన్న మురికి నీటిని తొలగిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీలోని ఎక్కడ పారిశుధ్య లోపం లేకుండా తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక దృష్టి పెడుతున్నామని. విద్యుత్ దీపాలు లేకుండా పంచాయతీల్లో ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ప్రతి పనులను చేపడుతు న్నామన్నారు. ఈ పనులను మంత్రి ఆర్కె రోజ కృషితో చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సర్పంచ్ పద్మ, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించండి..

ప్రజాశక్తి - బాలాయపల్లి: మన్నూరు కొత్తూరు నుంచి మన్నూరు మిట్టక వచ్చే లింక్ రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని గడప గడపకమన ప్రభుత్వ కార్యక్రమంకు హాజరైన ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు కోరారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడితే పది గ్రామాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. మండల కేంద్రం కి రావాలంటే గూడూరు రూరల్ మండలం గొల్లపల్లి బుజ్జి తర్వాత బాలా పెళ్లికి చేరుకోవాల్సి వస్తుందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ త్వరలో బ్రిడ్జి పనులు ప్రారంభించేందుకు ప్రత్యేక పనులు ప్రత్యేక చర్యలు చేపడతామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, తిరుపతి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు నెమలపూడి సురేష్ రెడ్డి, ఎంపీపీ సింగంశెట్టి భాస్కర్ రెడ్డి, జయంపు సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కరరావు, వైసిపి నాయకుడు చెన్నూరు మస్తాన్ పాల్గొన్నారు.

అయ్యా ..గుక్కెడు నీళ్లు ఇవ్వండి...!

'గడప గడపకు మన ప్రభుత్వం'లో సమస్యల వెల్లువ



ప్రజాశక్తి - బాలాయపల్లి: 'అయ్యా గుక్కెడు నీళ్ల ఇచ్చి ఆదు కోండి..' అంటూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కు మండలంలోని మన్నూరు గ్రామంకు శుక్రవారం వచ్చిన తిరుపతి జిల్లా వైసిపి అధ్య క్షుడు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా మన్నూరు మిట్ట, కొత్తూరు గ్రామ ప్రజలు తాగునీరు లేక అల్లాడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా చినుకు పడితే బురద బురదగా వీధులు తయార వుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సర్పంచ్ కి ఇప్పుడు గుర్తుకొచ్చిందా?

'మన్నూరు మిట్ట గ్రామంలో రాత్రి అయితే వీధిలైట్లు వెలగవు.. విష పురుగులు ఇళ్లల్లోకి వస్తున్నాయి.. ఇక బోరు మరమ్మతులకు గురై మూడు ఏడాదిలైంది. గ్రామ సర్పంచ్ కి ఇన్ని రోజులకి మా గ్రామం ఉందని గుర్తుకొచ్చిందయ్యా ?' అంటూ నేదురుమల్లి దృష్టికి తీసుకువచ్చారు.


సమస్యల పరిష్కారానికి హామీ

'నేను ఉండగా మీ సమస్యలు తీర్చేందుకు అందుబాటులో ఉంటా..' అని నేదురు మల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైసిపి ప్రచార కమిటీ అధ్యక్షుడు నెమలపూడి సురేష్ రెడ్డి, ఎంపీపీ సింగంశెట్టి భాస్కరరావు, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ సింగంశెట్టి భాస్కరరావు, జయంపు సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తిక్ రెడ్డి, వైసిపి నాయకురాలు కాటూరు తులసి రెడ్డి, మాజీ ఒక ఎంపీపీ రాయి రమేష్ చౌదరి, వైసిపి నాయకుడు చెన్నూరు. మస్తాన్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్

ప్రజాశక్తి -ఏర్పేడు : ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల బండారుపల్లిలో ఈ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మోగరాల తులసి, రామిరెడ్డి , కెరియర్ గైడెన్స్ కార్యక్రమాలు 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రధాన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ పలుకార్యక్రమాలు చేపట్టివిద్యార్థుల భవిష్యత్తు మెరుగుకు ఎంతగానో కృషి చేస్తోందని అధ్యాపకులు ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. ఏర్పేడు మండల కోఆర్డినేటర్ జి.శిరీష ప్రతి విద్యార్థి బాగా చదివి పరీక్షలు రాసి ఉన్నత చదువులు చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

సాహితీవేత్త లగడపాటి భాస్కర్ కన్నుమూత



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సాహితీ కురువృద్ధులు లగడపాటి భాస్కర్ (88) ఇకలేరు. వయసు పైబడటం, అనారోగ్యం కారణాలతో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ఆయన స్వగృహంలో గురువారం రాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు. సాహితీ మిత్రులతో పాటు శిష్యులు, అభిమానులు, రాజకీయ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. లగడపాటి అంతిమ సంస్కారాలు శు క్రవారం సాయంత్రం నిర్వహించారు. లగడపాటి భాస్కర చిత్తూరు జిల్లా బంగారుపాళెం మండలం సదకుప్పం గ్రామంలో 1935 అక్టోబరు 15న జన్మించారు. ఈయన విద్వాన్ (తెలుగు), ఎంఎ, ఎంఈడీ చదివారు. వివిధ ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో తెలుగు అధ్యాపకులుగా 33ఏళ్ల పాటు పని చేశారు. లగడపాటి భాస్కర్ తన 22వ ఏటనుంచే రచనలు ప్రారంభిం చారు. ఈయన అనేకరచనలు చేశారు.అధ్యాపకులుగా పని చేసిపదవీ విరమణ చేశారు. ఈయన సాహితీ సేవకు నందమూరి తారక రామారావు నుంచి పురస్కారం అందు కున్నారు. లగడపాటి మరణం సాహి తీ లోకానికి తీరని లోటని పలువురు కవులు, రచయి తలు ఆవేదన వ్యక్తం చేశారు.

సాహితీ వేత్తల నివాళి

లగడపాటి భాస్కర్ కు పలువురు సాహితీ వేత్తలు నివాళులు అర్పించారు. ఆయన మరణం తెలుగు సాహితీ లోకానికి, ధూర్జటి రసజ్ఞ సమాఖ్య కు తీరని లోటన్నారు. నివాళులు అర్పించిన వారిలో ధూర్జటి రసజ్ఞ సమాఖ్య ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి, ధూర్జటి బృందం గొడుగుచింత గోవిందయ్య, పత్ర జయచంద్ర రావు, తీగల వెంకటయ్య , గురునాథం, గణేష్, రవీంద్ర, శివ కుమార్, మునిసుబ్బారెడ్డి, డాక్టర్ నీరజ, జ్యోతి, అన్నపూర్ణ, పసుపులేటి హరిప్రసాద్ ఉన్నారు. లగడపాటి భాస్కర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు నివాళు లు అర్పించారు. ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

నాయకుల నివాళి

నివాళులు అర్పించిన వారిలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు, టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నారు.

కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయ పాఠశాలను తిరుపతి జిల్లా కమ్యూనిటీ మొబైల్ జేషన్ ఆఫీసర్ సురేష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఆ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లు ఏ విధంగా ఉపయోగిస్తున్నారు? వాటి ఉపయోగం విద్యార్థులకు ఉందా? బైజుస్ వారి విద్యా బోధన వీటి ద్వారా ఉపయోగకరమైన విద్యా బోధన అందుతుందా? అనే అంశాల గురించి విద్యార్థుల నుండి అభిప్రాయ సేకరణ చేశారు. ప్రభుత్వం డిజిటలైజేషన్ విధానంలో విద్యా బోధన జరగాలని ప్రాథమిక స్థాయి నుండి కంప్యూటర్ నాలెడ్జ్ పెరగాలని ఈ విధానం చేపట్టిందని మీరు విద్యాభ్యాసంలో ఏ సమస్య ఉన్న ఈ ఉపకరణం ద్వారా తెలుసు కోవచ్చన్నారు. అంతేకాకుండా మీకు అందించే భోజనం రుచికరంగా ఉందా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేను ప్రకారం ఆహార పదార్థాలు అందిస్తు న్నారా ? అని విద్యార్థుల నుండి రాబట్టారు. పలు రకాల రిజిస్టర్లు పరిశీలించి, ఆహార పదార్థాల సరుకులు నిల్వ ఉన్నాయా? పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉందో రుచి చూసి తెలుసుకున్నారు. పిల్లలకుఅటు నాణ్యమైన విద్యా బోధనతో పాటు, శారీరక ఎదుగుదల, ఆరోగ్యం కై ఆహార పదార్థాలను రుచికరంగా వడ్డించాలని సూచించారు. జె.వి.కె -4 వాడకం గురించి వివరించారు. విద్యార్థులను మరి ఏమైనా సమస్యలు ఉంటే తెలుపగా వారు సమస్యలు ఏమీ లేవని అధికారులకు విన్నవించారు. వీరితో పాటు ఎంఈఓ 1 కృష్ణయ్య కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి సీఎంఆర్టీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గుర్తు తెలియని శిశువు మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- పెళ్లకూరు:పెళ్లకూరు మండలంలోని దిగు చావాలి గ్రామం వద్ద నూతనంగా నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పక్కన గుర్తు తెలియని శిశు మృతదేహం ఉండ టంతో, స్థానికుల సమా చారంతో పెళ్లకూరు మండలం ఎస్సై శ్రీకాంత్ శు క్రవారం ఉదయం సంఘటనా స్థలం చేరుకుని శిశువు మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఈ విషయమై ఎస్ఐ మాట్లాడుతూ అప్పుడే జన్మించిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు బ్రిడ్జ్ పై నుండి గురువారం రాత్రి పడవేసి వెళ్లి ఉండవచ్చని పారవేసి వెళ్లినందున కుక్కలు లేదా నక్కలు రెండు కాళ్లను పీకి వేయడంవల్ల, కాళ్ల తప్ప మిగిలిన శరీర భాగం బాగా ఉబ్బిపోయి ఉందని ,చేతి భాగాన్ని డిఎన్ఏ టెస్ట్ కు పంపి , వీఆర్వో సహకారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి ప్రజాశక్తి- పుత్తూరు టౌన్ : నేసనూరు గ్రామ పంచాయతీలో కొత్తగా మంజూరైన వైయస్సార్ పెన్షన్లను నేసనూరు గ్రామ సచి వాలయంలో గ్రామ సర్పంచ్ గోవింద స్వామి రెడ్డి చేతుల మీదు గా పంపిణీ చేశారు. ఇంకా అర్హత కలిగిన వారు ఉంటే సచివా లయంలో నివేదిక ఇస్తే పరిశీలించి మంత్రి ఆర్కె రోజా దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తా మని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేసనూరు పంచా యతీ కార్యదర్శి జి సుజాత, సచివాలయం సిబ్బం ది, గ్రామ సచివాలయం కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటరీలు పాల్గొన్నారు.




వాణిజ్య శాస్త్రంతో అవకాశాలు అపారం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల, తిరుపతిలో ఈ రోజు వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో "వాణిజ్య శాస్త్రంతో అవకాశాలపై అవగాహన సదస్సు" ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ వై. గంగాధర్ రావు మాట్లాడుతూ వాణిజ్య శాస్త్ర అధ్యయనంతో అవకాశాలు అపారంగా ఉన్నాయని, ప్రపంచీకరణ నేపథ్యంలో, మేక్ ఇన్ ఇండియా పిలుపుతో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఉన్నత విద్య అభ్యసించేందుకు అనువైన కోర్సులు ఎన్నో ఉన్నాయని తెలిపారు. తదనంతరం విద్యార్థులచే వివిధ అంశాలపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ డా. సి.వాసుదేవులు, డిప్యూటీ వార్డెన్ డా. సిఎల్. చెన్నా రెడ్డి, అధ్యాపకులు ఈ.లోకేష్ రెడ్డి, యమున, అనురాధ, చంద్రికా భాయి, ప్రసన్న లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుచానూరులో పెను విద్యుత్ ప్రమాదం

ప్రజాశక్తి -తిరుచానూరు:తిరుచానూరు పంచాయతీ పరిధి లోని ముత్తు నగర్‌లో పెను విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగిందని స్థాని కు లు అభిప్రాయపడుతు న్నారు. విద్యుత్ ప్రమాదం జరిగిన వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించకపోవడంతో తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. దాదాపు ఆరు ఇళ్లల్లోని విద్యుత్ మీటర్లు పూర్తిగా కాలి పోయాయి. అదృష్టవశాత్తు ప్రాణ నష్టం లేకపోయినప్పటికీ అం దులో కాపురం ఉంటున్న వారు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.



పెళ్లకూరులో క్రీడల పోటీలు

ప్రజాశక్తి- పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని జడ్పీపిపి హై స్కూ లులో శుక్రవారం మండల ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు పోటీలు నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఈ క్రీడల్లో మండలంలో ఏడు హైస్కూళ్లకు ఆరు హైస్కూళ్ల నుండి సుమారు 60 మంది పాల్గొని వాలీబాల్, బ్యాడ్మింటన్, కో కో, కబడ్డీ మొదలైన ఆటలను విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో తమ ప్రతిభను కనపరిచారు. పి టి టీచర్ లేనందువల్ల రోసునూరు హై స్కూల్ నుండి విద్యార్థులు పాల్గొనలేక పోయారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు , ఎంఈఓ శంకరయ్య, హెచ్ఎం ముని శేఖర్ ,సర్పంచ్ వాని, రఘునాయుడు మరి కొంతమంది నాయ కులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ప్రజాశక్తి -రామచంద్రపురం: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలను అలవర్చుకోవాలని, క్రీడలతోనే మానసిక విల్లాసం ఏర్పడుతుందని మండల విద్యాశాఖ అధికారులు మార్కండేయ నాయుడు, జయ వేలు అన్నారు. శుక్రవారం నెత్తకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థిని విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, యోగ, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో 148 మంది క్రీడాకారులు నియోజకవర్గస్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 20, 22, 25వ తేదీల్లో చంద్రగిరి బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తులసి కుమారి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి సుబ్రమణ్యం రెడ్డి, పీడీలు రామకృష్ణ, సురేష్, గోపీనాథ్, దేవరాజ్, భార్గవి పాల్గొన్నారు.

పంటల సాగులో సాంకేతిక పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్ :ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం తిరుపతి వారి దత్తత గ్రామమైన మన్నసముద్రం, బండారుపల్లి గ్రామానికి చెందిన రైతులకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో పంటల సాగులో నూతన సాంకేతిక పద్ధతులపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రాంతీయవ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ సి.రమణ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా స్థానాల నుంచి వెలువడిన అధిక దిగుబడి నిచ్చే నూతన నూతన వంగడాలతో పాటు శాస్త్రవేత్తలు సూచనలను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిన పొందాలని కోరారు. శిక్షణలో పాల్గొన్న రైతులందరికీ ఉచితంగా వ్యవసాయ పంచాంగం, జీవన ఎరువుల ను అందించారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి, మనసముద్రం గ్రామాలకు చెందిన 25 మంది రైతులు, పరిశోధనస్థాన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని కుటుంబానికి కళాశాల బృందం సాయం

ప్రజాశక్తి -నాగలాపురం: స్థానిక ప్రైవేటు అక్షరా జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న పోలమ్మకు పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి ఎస్టీ కాలనీలో ఇల్లు వుంది. ఇది ఆదివారం అగ్ని ప్రమాదంలో కాలి బూడి దయింది. ఈ ప్రమాదంలో ఇంటిలో ఉన్న దుస్తులు, కొంత నగదు, బంగారం తో పాటు పాఠ్య పుస్తకాలు పూర్తిగా ఖాళీ బూడిద అవడంతో కళాశాల కరస్పాండెంట్ ఉదయ్ కుమార్, హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ పెద్ద మనసుతో విద్యార్థినికి రెండు సంవత్సరాల కళాశాల ఫీజును పూర్తిగా రద్దు చేస్తూ , పాఠ్య పుస్తకాలుఅందించారు. కళాశాల ఉపాధ్యాయులు విద్యా ర్థి నికి కుటుంబానికి నిత్యా వసర సరు కులను అందిం చారు. అంతేకాక తమ తోటి విద్యార్థిని విద్యార్థులు పోలమ్మ కుటుంబానికి 5116 రూపాయలు తమ వంతు సాయం గా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఢిల్లీ, లావణ్య, సంధ్య,రేవతి, లావణ్య లతా, శీనస్, అంబేద్కర్, ప్రమీల, రమ్య, ఇలంగోవన్, కళ్యాణి, మనీ, మహేష్, ఆంటోనీ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



భావితరాల సాధికారతతోనే ప్రజాస్వామ్యం పటిష్టం

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వై. గంగాధర్ రావు

ప్రజాశక్తి - క్యాంపస్ :అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని ఈ రోజు శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వై. గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతంగా ముందుకు సాగాలంటే రాజకీయ, పరిపాలనలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఆ దిశగా వారిలో స్ఫూర్తిని రేకెత్తించితే ప్రజాస్వామ్యం భలోపేతమవుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రపంచం పై ఎంతో ప్రభావం చూపించే నిర్ణయికరణలో యువత అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని ప్రస్తుత ప్రపంచ రాజకీయ వాతావరణంలో యువకులు ప్రజాస్వామ్యానికి ప్రస్తుత , భవిష్యత్తు సంరక్షకులు అని చెప్పారు. యువకుల అభిప్రాయాలను ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకునే వాతావరణాన్ని సృష్టించడం చాలా కీలకమని అభిప్రాయపడ్డారు. కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు డా. సి. ఎల్. చెన్నారెడ్డి ఈ సంవత్సరం థీమ్ భవిష్యత్తులో ప్రజాస్వామ్యాన్ని నిర్ధారించడంలో యువకుల పాత్రపై దృష్టి సారించడం ద్వారా "తదుపరి తరానికి సాధికారత" అనే అంశంపై ప్రసంగించారు. పౌరశాస్త్ర అధ్యాపకుడు వై.మహేశ్వరయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సి. వాసుదేవుల నాయుడు, అధ్యాపకులు వై.చిన్ని కేశవులు, ఎస్. భారతమ్మ, సి.రేవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కబ్జా భూములు కాపాడాలి..

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : చిల్లకూరు మండలంలో ఎస్సి ఎస్టీ పేద ప్రజలకు ఇచ్చిన భూములను కొంతమంది పెత్తందారులు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని దీనిపై అధికారులు స్పందించడం లేదని గూడూరు ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆల్ ఇండియా ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. భూ మాఫియాను అరికట్టాలని నినాదాలు చేశారు. ఫోరం అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర మాట్లాడుతూ చిల్లకూరు మండలం బుదనం గ్రామంలో ఎస్సి ఎస్టీలకు ప్రభుత్వం ఇచ్చిన భూములలో సాగు చేసుకునే జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్నా భూమిని ఆక్రమించిన రవి వర్మపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై మండల అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ సభ్యులు విజయ్ కుమార్, ప్రసాద్, మోహన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ పోషకాహార మాసాన్ని పురస్కరించుకుని, ఎస్పీఎంవీవీలోని గృహ విజ్ఞానశాస్త్ర విభాగం, డాక్టర్ వి.బిందు విభాగాధిపతి, డాక్టర్ జి.శిరీష ఎన్ఎస్ఎస్ యూనిట్-10 కార్యక్రమ అధికారి పర్యవేక్షణలో విద్యార్థులకు వంటల పోటీలు నిర్వహిం చారు. వివిధ విభాగాలకు చెందిన సుమారు 40 మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ శివయ్య , ట్రెజరర్ వీరేంద్ర నాథ్ , వాకాటి రాంమోహన్ రావు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకుఉద్యమిద్దాం: ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - గూడూరు :ఎస్‌సిల వర్గీకరణకు అందరూ కలిసి కట్టుగా ఉద్యమించాలన ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. గూడూరు పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల భవనం లో నవ్యాంధ్ర ఎమ్ఆర్పిఎస్ గౌరవాధ్యక్షులు ఆదూరు రత్నం మాదిగ ఆధ్వర్యంలో, మాదిగల మేల్కొలుపు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదూరు రత్నం మాదిగ మాట్లాడుతూ నవ్యాంధ్ర ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పరిసపోగు శ్రీనివాసరావు ఉమ్మడి 13జిల్లాల పర్యటన లో భాగంగా శుక్రవారం గూడూరుకి విచ్చేశారు. ముందుగా ఎమ్ఆర్ పీఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గూడూరు గోడ గడియారం సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీ గా బయలుదేరి విశ్రాంత ఉద్యోగుల భవనంకు చేరుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా మాదిగ ల రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్నామని, కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల సమయంలో మాదిగలు కలిసి కట్టుగా పోరాడి ఎస్సీ వర్గీకరణ చేసేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొని వచ్చి, ఎస్సీ వర్గీకరణ చేయించుకొని, మాదిగలకు రావలసిన ప్రభుత్వఫలాలు, మాదిగలకు వచ్చేవరకు పోరాటం చేసేందుకు మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా నాయకులు శంకరయ్య మాదిగ, రమణా రావు మాదిగ, కోటి మాదిగ, దామోదర్ మాదిగ, మాదిగ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాశక్తి - గూడూరు టౌన్ :గూడూరు రెండవ పట్టణ పరిధిలోని మాలవ్యనగర్ ప్రాంతంలోని 19 సచివాలయం పరిధిలో శు క్రవారం 40 లక్షల నిధుల తో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు శంకుస్థాపన చేశారు. ముందు స్థానిక వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్ వినీష్ యాదవ్ , ఎస్సీ సెల్ నాయకులు నరసయ్య ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులు నాయకులతో కలిసి సీసీ రోడ్లు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని సత్వర పరిష్కార ధ్యేయంగా కృషి చేస్తున్నామని తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నానని అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వినీష్ యాదవ్ , నరసయ్య పాల్గొన్నారు.

డిస్నీ హాట్‌స్టార్‌తో 'థమ్స్ అప్ ఫ్యాన్ పల్స్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : కోలా కంపెనీ, డిస్నీం హాట్‌స్టార్‌తో కలిసి వినూత్నమైన రీతిలో రూపొందించిన, క్రికెట్ అనుభవాన్ని అందించే 'థమ్స్ అప్ ఫ్యాన్ పల్స్'ని ప్రారంభించినట్లు కోకో కోల సీనియర్ డైరెక్టర్ టిష్ కాండేనో తెలిపారు. ఆ సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ థమ్స్ అప్ నిజమైన స్ఫూర్తితో ప్రతిధ్వనిస్తూ క్రికెట్ కంటెంట్ ల్యాండ్‌స్కేప్‌ని మార్చేందుకు మొదటి-సారి-ఇటువంటి ప్రయత్నం చేసామన్నారు.. 'థమ్స్ అప్ ఫ్యాన్ పల్స్' కేవలం ప్లాట్‌ఫారమ్ మాత్రమే కాదుబీ అభిమానులకు వారి అభిప్రాయాలను పంచుకోవడానికి, నిపుణులతో సంభాషించడానికి ఇది ఉపయోగపడుతుందన్నా ప్రముఖ సీనియర్ క్రికెటర్లు సౌరవ్ గంగూలీ, యువరాజ్ సింగ్, గౌతమ్ గంభీర్, వీరేంద్ర సెహ్వాగ్, దినేష్ కార్తీక్‌లతో సహా అగ్రశ్రేణి నిపుణులతో కూడిన ఈ సిరీస్, "వాయిస్ ఆఫ్ క్రికెట్" - హర్ష భోగ్లే ద్వారా హోస్ట్ చేసామన్నారు. అతను రాబోయే ప్రపంచ కప్‌లోని ప్రతి అంశానికి సంబంధించి ప్రత్యేకత అందించడం ద్వారా ప్రతి క్రికెట్ అభిమానిని అలరిస్తుందని తెలిపారు. క్రికెట్ అభిమానులు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్నీ స్టార్ నెట్వర్క్ హెడ్ అజిత్ వర్గీస్ పాల్గొన్నారు.